క్లుప్తంగా

నూతన ఉపసర్పంచ్‌కు సత్కారం

దెందులూరు: గోపన్నపాలెం నూతన ఉపసర్పంచ్, వైఎస్సార్ సీపీ ఏలూరు పార్లమెంటరీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట పద్మారావును శుక్రవారం దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు సత్కరించారు. జ్ఞాపిక అందజేశారు. సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, ఎంపీటీసీలు, ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు, నాయకులు కొండేటి గంగాధరాబాబు, కొండేటి హనుమంతు, మాగంటి కృష్ణమోహన్, వీరంకి సత్యనారాయణ, మోర్ల సుబ్బారావు, వార్డు మెంబర్లు, గ్రామ కార్యదర్శులు యహోషువా తదితరులున్నారు.

వైభవంగా సత్యనారాయణ స్వామి కల్యాణం

నిడమర్రు: అడవికొలను సత్యనారాయణపురంలో శ్రీరమా సత్యనారాయణస్వామి కల్యాణం శుక్రవారం కన్నుల పండవగా నిర్వహించారు. నిమ్మల నరేష్‌కుమార్ దంపతులు స్వామి వారి కల్యాణం చేసారు. ఈ కల్యాణానికి అడవికొలను, ఎనికేపల్లి, నిడమర్రు నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరూ స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జరిగిన అన్న సమారాధనలో 2వేల మంది భక్తులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు

పెదవేగి : తన కుమార్తె కనిపించడం లేదంటూ ఓ మహిళ శుక్రవారం పోలీసులను ఆశ్రయించింది. పెదవేగి ఎస్సై ఎం లక్ష్మణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దెందులూరు మండలం వేగవరం దగ్గర కొత్తపల్లికి చెందిన ఓ మహిళకు ఇద్దరు కుమార్తెలు, భర్త డ్రైవర్ పనిచేస్తూ ఇంటికి రాకుండా పట్టించుకోకపోవడంతో ఆ మహిళ పుట్టినిల్లు పెదవేగి మండలం నాగన్నగూడెంకు ఇద్దరు కుమార్తెలను తీసుకుని వచ్చేసింది. ఈనెల 4న కూలి పని నిమిత్తం వెళ్లిన ఆ మహిళ సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా పాఠశాలకు సెలవుల కారణంగా ఇంటి దగ్గర ఉన్న తన రెండో కుమార్తె(13) కనపడలేదు. దీంతో ఆ మహిళ, కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారి ఇంటి వద్ద వెతికినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించింది. పెదవేగి మండలం రామశింగవరానికి చెందిన కంటిపూడి రాజ్‌కుమార్ తన పెద్దమ్మ ఊరైన నాగన్నగూడెంలో తన ఇంటి సమీపంలో ఉంటూ కూలి పనికి వెళ్తున్నాడని అతనిపై అనుమానం వ్యక్తం చేస్తూ బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

ఉత్సవాలకు ఆహ్వానం



ఎంపీ కోటగిరి శ్రీధర్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

పెదపాడు: అప్పనవడులోని అభయాంజనేయ స్వామి జయంత్యుత్సవాలకు ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను ఆలయ కమిటీ ఆహ్వానించారు. శుక్రవారం ఆయన నివాసంలో కలుసుకుని ఆయనకు ఆలయ కమిటీ, అర్చకులు ఆహ్వాన పత్రికను అందించారు. మారుతీ రామాచార్యులు, పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, అర్చకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక సచివాలయ వ్యవస్థ

- ప్రజల వద్దకు వెళ్లి వారి ఇబ్బందులు తెలుసుకోవాలి
- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- సచివాలయ సిబ్బందికి సూచన



పెదపాడు మండలంలోని సకలకొత్తపల్లిలో ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సచివాలయ వ్యవస్థ ఉందని, దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. పెదపాడు మండలంలోని ఎస్‌కొత్తపల్లి, కొణికి గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను అబ్బయ్యచౌదరి దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీలు నిర్మించాలని, రహదారులు అభివృద్ధి చేయాలని, ఇళ్ల స్థలాలు అందించాలని, ఇంటి రుణం అందించాలని కొంతమంది అబ్బయ్యచౌదరి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖా అధికారులను ఆదేశించారు. ఇళ్ల స్థలాలు అందించేందుకు భూసేకరణ చేయాలని ఆదేశించారు. గ్రామంలో పట్టాలు మంజూరు అయిన వారికి జగనన్న ఇళ్ల పట్టాలను పంపిణీ చేసారు. గ్రామంలోని చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకే గ్రామ సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని, ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. మరలా పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి తమ మద్దతు కొనసాగించాల్సిన అవసరముందని ప్రజలను కోరారు. మాన నమ్మకం నువ్వే జగన్‌కు విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనులు, పథకాలపై ప్రజలకు పార్టీ నాయకులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపీ చంద్ర దుర్గాప్రసాద్, గోగుంట సొసైటీ అధ్యక్షుడు భావరాజు సత్యన్నారాయణ, వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, స్థానిక సర్పంచ్ చేపేని రంగారావు, వైకుంఠపు ధనంజయ్, తమలాల శ్రీనివాసరావు, సాధం కిశోర్, తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, ఏపీఎం దాసరి సుమలత, ఈఓఆర్డీ ఎస్ సూర్యకుమార్ పాల్గొన్నారు.

తేమ ధాన్యం కొనుగోలు చేయాలి

దెందులూరు: రాష్ట్ర ప్రభుత్వం తేమ, నూక శాతం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం జాతీయ రహదారి సమీపంలో దెందులూరు వద్ద ధాన్యం కల్లాల వద్ద రైతులు, కౌలు రైతులను పరామర్శించారు.

విద్యుత్ ఉద్యోగులకు మెమోలు

దెందులూరు: గోపన్నపాలెంలో ఇటీవల పసుమర్తి శ్రీను కూల్‌డ్రింక్ షాపు వద్ద సీసాలు పగులకొట్టిన సంఘటనలో విద్యు త్ శాఖ ఏడీఈ త్రివాస్ నిందితులైన విద్యుత్ ఉద్యోగులకు మెమోలు శుక్రవారం జారీ చేశారు. నిందితులైన ఇద్దరు చందు, సుధాకర్ విద్యుత్ ఉద్యోగులపై దెందులూరు పోలీస్‌స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు నమోదై కేసు కట్టడం విదితమే. శాఖాపరమైన విచారణకు ఆదేశించడంతో పాటు మెమోలు ఇచ్చామని ఏడీఈ తెలిపారు.

అడవికొలనులో డ్రోన్ ప్లేతో భూ రీసర్వే



డ్రోన్‌తో భూ రీసర్వేను ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

నిడమర్రు: ప్రభుత్వం చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా శుక్రవారం అడవికొలనులో అధికారులు, ప్రజా ప్రతినిధులు డ్రోన్ ప్లే ద్వారా భూ రీసర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు పుప్పాల మెహర్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ రీసర్వేతో దీర్ఘకాలికంగా రైతుల మధ్య భూ సరిహద్దులకు సంబంధించి నెలకొన్న వివాదాలు పరిష్కారమవుతాయన్నారు. మండల సర్వేయర్ విజయరాజు మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి రీసర్వే చేస్తున్నట్లు వెల్లడించారు. డ్రోన్లు నిరంతరాయంగా పనిచేసి రిఫరెన్స్ స్టేషన్లు, జీపీఎస్ రోవర్లు వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నామన్నారు. దీనికి ప్రతి రైతు స్థానిక అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వరరావు, వైసీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపోలు వెంకటసుబ్బారావు, రైతులు పాపోలు రంగారావు, నిమ్మల రమేష్, నిమ్మల బుజ్జి, పాపోలు సుబ్బారావు, చిన్న, వీఆర్వో సాయి, సర్వేయర్ పవన్‌కుమార్ తదితరులున్నారు.

సోషల్ మీడియా వేదికగా నీచమైన పోస్టులు

- నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్‌తో వ్యక్తిగత హననం
- జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన కామిరెడ్డి నాని

ఏలూరు టౌన్: దెందులూరు నియోజకవర్గంలో కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా చేసుకుని నకిలీ ఫేస్‌బుక్ ఖాతాలు సృష్టించి వ్యక్తిగతంగా నన్ను, కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటూ వ్యక్తిగత హననానికి పాల్పడుతున్నారని, విచారణ చేసి బాధ్యులపై కఠినమైన చర్యలు చేపట్టాలని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల ఇన్‌ఛార్జ్, శ్రీరామవరం సర్పంచ్ కామిరెడ్డి నాని తెలిపారు. ఏలూరు జిల్లా ఎస్పీ డీ.మేరీ ప్రశాంతికి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కామిరెడ్డి నాని మాట్లాడుతూ దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి సహకారం అందిస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెడుతూ ఉంటానని తెలిపారు. తాను కొఠారు అబ్బయ్యచౌదరి ఫాలోవర్స్ పేజీని నడిపిస్తున్నానని తెలిపారు. ఈ పేజీలో కొందరు అజ్ఞాత వ్యక్తులు ఇతర పార్టీ నాయకులను, వారి కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఉచ్ఛరించలేని, రాసేందుకు వీలులేని బూతులు, పదజాలంతో నీచమైన రీతిలో పోస్టులు పెడుతున్నారని తెలిపారు. ఇతర పార్టీ నాయకుల్లో మాపై లేనిపోని అపోహలు సృష్టించే రీతిలో కావాలనే దారుణమైన పోస్టులు పెడుతున్నారని తెలిపారు. దీనిపై ఏప్రిల్ 30న దెందులూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా 133/2023 క్రైమ్ నంబర్‌తో కేసు నమోదు చేశారని కామిరెడ్డి నాని వివరించారు. దీంతో రెచ్చిపోయిన అజ్ఞాత వ్యక్తి ఎమ్మెల్యే పేరుతో ఒక నకిలీ పేస్‌బుక్ అకౌంట్ సృష్టించి దానిలో వ్యక్తిగతంగా నన్ను, నా భార్యను లక్ష్యంగా చేసుకోవటంతోపాటు, దెందులూరు ఎమ్మెల్యేను కించపరిచేలా వ్యక్తిగతంగా దూషిస్తూ, మార్ఫింగ్ ఫొటోలను అప్‌లోడ్ చేస్తూ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని, ఇలాంటి చర్యలతో దెందులూరు నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ ప్రతిపక్షాలకు ప్రజలే బుద్ధి చెప్తారు



భీమడోలులో సర్పంచ్ క్యాంపు కార్యాలయం ప్రారంభించిన వైసీపీ నేతలు

భీమడోలు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తుంటే... ఓర్వలేని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని, ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని వైసీపీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్ అన్నారు. భీమడోలు సర్పంచ్ పాము సునీతామాన్ సింగ్ ఏర్పాటు చేసిన తన క్యాంపు కార్యాలయాన్ని శుక్రవారం మండల సాగు సలహా సంఘం అధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు సర్పంచ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్‌లు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. దీనితో ప్రజలంతా వైసీపీకి వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉండడంతో ప్రతిపక్షాలు టీడీపీ, జనసేనలు తమ మనుగడను కాపాడుకునేందుకు ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా పని చేస్తున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు అన్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి ఆర్.నాగేశ్వరరావు, గ్రామ పార్టీల అధ్యక్షుడు మద్దాల అప్పారావు, రామిశెట్టి శ్రీను, నాయకులు సుతాపల్లి ప్రసాద్, అంబటి నాగేంద్రప్రసాద్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

8 నుంచి వేసవి విజ్ఞాన శిబిరాలు

భీమడోలు: భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో ఈనెల 8 నుంచి జూన్ 16వ తేదీ శుక్రవారం వరకు 40 రోజుల పాటు వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకులు కె.శ్రీనివాస్, డీఎస్‌బీ అమర్‌నాథ్, జి.నాగమణి శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. గ్రామాల్లోని 6 నుంచి 9వ తరగతి వరకు చదువుకుంటున్న బాలబాలికలు వేసవి సెలవుల్లో స్థానిక గ్రంథాలయాల్లో ఆనందం, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉచిత వేసవి విజ్ఞాన తరగతులను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరాల్లో చిన్నారులు నీతి వినడం, చదవడం, పుస్తక సమీక్షలు, చిత్రలేఖనం, చదరంగం, స్పోకెన్ ఇంగ్లీషు, సృజనాత్మక కార్యక్రమాలను అనుభవం గల రిటైర్డ్ ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలతో నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు గ్రంథాలయాల్లో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

సచివాలయాల నిర్మాణాలకు రూ.1.9 కోట్ల విడుదల

పెదవేగి : పెదవేగి మండలంలో గ్రామ సచివాలయాలు పూర్తిస్థాయిలో రూపు దిద్దుకుంటున్నాయని ఎంపీడీఓ గంజి.రాజ్ మనోజ్ అన్నారు. మండల వ్యాప్తంగా ముగింపు దశలో ఉన్న భవనాలు శరవేగంగా పూర్తి చేసి, ప్రజలకు సేవలందించే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. అందుకు ప్రభుత్వం రూ.1.9 కోట్ల నిధులు విడుదల చేసిందని ఎంపీడీఓ చెప్పారు. ఇప్పటివరకు 20 గ్రామాల్లో సచివాలయ భవనాలు పూర్తిస్థాయిలో నిర్మితమయ్యాయన్నారు. మరో 24 సచివాలయ భవనాలను తుది మెరుగులు దిద్దుకుంటున్నాయని రాజ్ మనోజ్ తెలిపారు. త్వరలోనే సచివాలయాలన్ని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి నేతృత్వంలో ప్రారంభం కానున్నాయని రాజ్ మనోజ్ వివరించారు.

ఘనంగా చక్రస్నానం, పూర్ణాహుతి పూజలు

భీమడోలు: దేవదాయ ధర్మదాయశాఖ పరిధిలోని గుండుగొలనులోని శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఐదో రోజైన శుక్రవారం స్వామి, అమ్మవార్లకు లక్ష్మీ కుంకుమ పూజలు, చక్రస్నానం కనుల వేడుకగా నిర్వహించారు. స్వామి వార్లకు శాస్త్రోక్తంగా పూర్ణాహుతి పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు వగ్వాల మీనాకుమారి అచ్యుత రామారావు దంపతులు పూజలు చేసారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వార్లను దర్శించుకున్నారని ఈవో డి.శంకరరావు పాల్గొన్నారు.

గోపీనాథపట్నంలో ఆధార్ సెంటర్ ప్రారంభం

ఉంగుటూరు: గోపీనాథపట్నంలో ఆధార్ సెంటరును సర్పంచి పుత్సాకాలయ విష్ణుమూర్తి శుక్రవారం ప్రారంభించారు. చిన్నారులకు ఆధార్ కార్డుల నమోదు కార్యక్రమం ప్రారంభించినట్లు సర్పంచి పుత్సాకాయల విష్ణు తెలిపారు. గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పంచాయతీ కార్యదర్శి ,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ లక్ష్యం పెంపు

ఉంగుటూరు: ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పెంచుతున్నట్లు ఆర్డీవో పెంచల కిషోర్ శుక్రవారం వెల్లడించారు. చేబ్రోలు ఆర్‌బీకే పరిధిలో 368 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్మాన్ని శుక్రవారానికి పూర్తిచేశామన్నారు. ఆర్‌బీకే పరిధిలో రైతుల విజ్ఞప్తి మేరకు సేకరణ లక్ష్యాన్ని మరింత పెంచాలని కలెక్టరు ప్రసన్న వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. లక్ష్మాన్ని పెంచుతూ కలెక్టరు ఆదేశాలు జారీ చేశారని ఆర్డీవో తెలిపారు. గోనె సంచులు అవసరమైన సరఫరా చేశామన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సహాయం అందజేత



ఆర్జావారిగూడెంలో అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం, బియ్యం అందిస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్, తహసీల్దార్ తదితరులు

భీమడోలు: అగ్ని ప్రమాదబాధిత కుటుంబాలను ఆదుకునేందుకు మానవతావాదులు ముందుకు రావాలని భీమడోలు తహసీల్దార్ షంషూద్దీన్, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్ సింగ్ కోరారు. భీమడోలు పంచాయతీ శివారు ఆర్జావారిగూడెంలోని శుక్రవారం వేకువజామున నిరుపేద కుటుంబాలకు చెందిన బోయిన బీబీ, మార్తల ఇళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలి బూడిదయ్యాయి. కట్టుబట్టలతో నిరాశ్రయులై ఆ రెండు కుటుంబాలు రోడ్డున పడ్డాయి. శుక్రవారం ప్రభుత్వ సాయానికి తోడు ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, సర్వేయర్లు స్పందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆ రెండు కుటుంబాలకు రూ.22వేల నగదు, 140 కేజీల బియ్యంను అందించారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఆ రెండు కుటుంబాలకు వంట సామగ్రి, దుప్పట్లు, నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలకు అగ్ని ప్రమాదం తీరని నష్టాన్ని చవి చూపిందన్నారు. ఆ కుటుంబాలకు ఆదుకునేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. తహసీల్దార్ షంషూద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా రావాల్సిన ఆర్థిక సాయాన్ని అందేలా తన కృషి చేస్తానన్నారు. దాతృత్వాన్ని చాటిన సచివాలయ ఉద్యోగులు, సర్వేయర్లు, ప్రజాప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల సాగు సలహా సంఘం అధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, సచివాలయాల మండల కన్వీనర్ మద్దుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, చైతన్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పాము సునీతామాన్‌సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, సొసైటీ డైరెక్టర్ సవలం నాని, వీఆర్వో వెజ్జు వినయ్‌కుమార్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

భీమడోలు: భీమడోలు పంచాయతీ శివారు ఆర్జావారిగూడెంలో అగ్ని ప్రమాదానికి గురై రెండు ఇళ్లు కాలి సర్వం కోల్పోయి నిరాశ్రయులైన రెండు కుటుంబాలకు భీమడోలు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తమ దాతృత్వాన్ని చాటుకుంది. బోయిన బేబి, బోయిన మార్తల కుటుంబాలకు శుక్రవారం సాయంత్రం మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు నిత్యవసరాలు, బియ్యం, దుప్పట్లు అందించారు. సాయిరామ్ క్లాత్‌షోరూమ్ అధినేత, వైసీపీ నేత పున్నం గోపి ఆర్థిక సాయంతో రెండు కుటుంబాలకు నూతన వస్త్రాలను అందించారు. ఉమ్మడి జిల్లాల మానవత సంస్థ అధ్యక్షుడు రామిశెట్టి గంగాధరరావు, మండల కన్వీనర్ పంచకర్ల సత్యనారాయణ, మండల చైర్మన్ గుల్ల నూకరాజు, డాక్టర్ పాము మాన్‌సింగ్ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు మానవత సేవలు

గణపవరం: సేవా కార్యక్రమాల్లో అగ్రగామిగా ఉన్న మానవత సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు మానవత రాష్ట్ర అభివృద్ధి కమిటీ కన్వీనర్ జానకిరామరాజు అన్నారు. శుక్రవారం గణపవరం మండల మానవత సర్వసభ్య సమావేశం పిప్పరలో మండల మానవత అధ్యక్షుడు వంకాయల రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానవత సంస్థ సభ్యత్వాలను మరింతగా పెంచడం ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు అమలు చేయవచ్చని సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా పేదలు, వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. సమావేశంలో మండల మానవత కార్యదర్శి బుద్దారపు పుల్లయ్య, రీజియన్ చైర్‌పర్సన్ కాకర్ల వినాయకం, మానవత సభ్యులు పాతపాటి హరికుమార్‌రాజు, సాగిరాజు సుబ్బరాజు, బొడ్డు శ్రీనివాసరావు, పెరుమాళ్ల ఆంజనేయులు, కాళ్లకూరి సత్యానారాయణ, గుడ్ల కృష్ణారావు, అందరివాడు సుబ్బరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు గ్రామీణ సమస్యలపై అధ్యయనం చేయాలి

గణపవరం: విద్యార్థి దశ నుంచే గ్రామీణ ప్రాంతాలపై అవగాహన కలిగి, గ్రామీణ ప్రాంత సమస్యలపై అధ్యయనం చేయాలని, గ్రామీణ ఆర్థిక, సామాజిక సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూసనపూడి సోమసుందర్ అన్నారు. శుక్రవారం గణపవరం మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి అధ్యక్షతన కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టుపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. సోమసుందర్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రామీణ సమస్యలపై అవగాహనకు కమ్యూనిటీ సర్వీసు ప్రాజెక్టు దోహదపడుతుందన్నారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె.స్వరూపరాణి మాట్లాడుతూ చానమిల్లి, అడవికొలను, జల్లికొమ్మర, గణపవరం, పెదనింద్రకొలనులో ఈ ప్రాజెక్టు సభ్యులు అధ్యయనం చేస్తారని తెలిపారు. సదస్సులో వైస్ ప్రిన్సిపల్ మధురాజు అధ్యాపకులు పాల్గొన్నారు.